తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
23 ఆగస్టు 2025
పేజీలు : 10
Follow :



## భారీగా గంజాయి స్వాధీనం

**సంగారెడ్డి, ఆగస్టు 22 (జనం సాక్షి)**
ఎన్ఫోర్స్మెంట్ అధికారులు హరికృష్ణ మణెమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ స్టేషన్ సంగారెడ్డి టీంలు జిల్లా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని గోకుల్ ఫంక్షన్ హాల్ వద్ద వాహనాలు తనిఖీలు చేయాగా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన యజ్జల చిరంజీవి అనే వ్యక్తి అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. ఒడ్డిషా నుండి బీడ్ మహారాష్ట్ర తరలిస్తుండగా పట్టుకొని నిందితుడిని నుంచి (5.402) కిలోల ఎండు గంజాయిని, టాటా విస్తా కార్ 1 మొబైల్ ఫోనను స్వాధీనపరచుకుని నిందితుడితులను సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌కి తరలించారు. దాడులలో సీఐ శంకర్, ఎస్సైలు హనుమంతు, అనుదీప్, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్ రెడ్డి, కానిస్టేబుల్స్ పండరి, అరుణజ్యోతి, సుభాష్, శివ,రాజేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లు బాగు చేయరు..
# ఇబ్బందులు తీరవు..

**మొగుడంపల్లి ఆగస్టు 22 (జనం సాక్షి):**
ప్రజల అవసరాలు,వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆయా గ్రామాలకు తారు, మట్టి రోడ్లు నిర్మిస్తుంది. మొగుడంపల్లి మండల పరిధిలోని ధనశ్రీ గ్రామ రోడ్డు ఏళ్ల కిందట నిర్మించారు. ఈ రోడు మరమ్మత్తులకు నోచుకోక ధ్వంసమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిత్యం ఈ మార్గాలలో రాకపోకలు సాగే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టి అవస్థలు దూరం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**భారీ వాహనాలతో దారులు ధ్వంసం**
మండల పరిధిలోని రోడ్డు ధ్వంసమై, కంకర తేలి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో భారీ వాహనాలు రాకపోకలు పెరగడంతో పెద్దగా మారి నిత్యం రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. రాత్రులు గుంతలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం ప్రయాణాలు చేసే ద్విచక్ర వాహనదారులు. వెన్ననొప్పి వస్తుందని వాపోతున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

**మూల మలుపు ప్రమాదానికి పిలుపు..**
మండల కేంద్రంలోని రోడ్డు మూలమలుపు వద్ద రోడ్డు గుంతలుగా మరి అద్వానంగా తయారయింది. ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని వాహనదారులు వాపోయారు. వర్షాకాలంలో మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వాహనాలు వేగంగా వస్తే అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు గుంతలను పూడ్చి సూచిక బోర్డ్ ను అమర్చాలని ఇలా చేయడం వల్ల కొద్ది మేరకు ప్రమాదాలు తగ్గించవచ్చని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



## యూరియా కోసం పడిగాపులు..



**రైతు వేదిక చుట్టూ లైన్లో పాస్ బుక్కులు పెట్టిన రైతులు**

**యూరియా కొరత లేదని చెబుతున్న కలెక్టర్, అధికారులు**

**ఉదయం 6 గంటలకే బారులు తీరిన జనం**

**చిలప్ చేడ్, ఆగస్టు 22 (జనంసాక్షి) :**
రైతు వేదిక వద్ద ఉదయం 6 గంటల నుండి యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలో దాదాపుగా యూరియా కొరత లేదని చెబుతున్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు శుక్రవారం నాడు ఉదయం ఆరు గంటల నుండి రైతు వేదిక చుట్టూ దాదాపుగా 1000 కి పైబడి రైతులు తమ పట్టా పాస్ బుక్కు జిరాక్స్‌ను లైన్లో పెట్టి యూరియా కోసం రైతులు నాన్న అవస్థలు పడుతుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం రైతుల గోష పట్టనట్టు రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని చెప్పడం సరికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు రైతులను నమ్మించి నట్టేట ముంచుతున్నాయని రానున్న రోజుల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెల్లించుకోక తప్పదని రైతు లేనిదే రాజ్యం లేదంటూ నీతులు పలికే రాజకీయ నాయకులు ఇప్పుడు ఎక్కడున్నారని ఏ ఒక్క నాయకుడు కూడా రైతుల కొరకు ఆలోచించిన పాపాన పోలేరని రైతులు ఆగ్రహం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు తెరిచి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యూరియాకు సమానంగా నానో యూరియా లిక్విడ్

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు**

**తూప్రాన్ ఆగస్టు 22 (జనం సాక్షి):** యూరియా వద్దు నానో యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. మండలంలోని వెంకట రత్నాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వరి పొలంలో నానో యూరియా స్ప్రే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా మార్కెట్లో దొరకడం లేదని ఆందోళన చెందవద్దని యూరియాతో సమానంగా పనిచేస్తుందని ఒక ఎకరా పొలానికి ఒక లీటర్ నానో ఎరువు అవసరమని స్ప్రే చేస్తే యూరియాతో సమానంగా పనిచేస్తుందని చెప్పారు. ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగ వాడాలని నానో యూరియా అన్ని కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని మార్కెట్లో పుష్కలంగా లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు విస్తరణ అధికారి సింధు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకమైన పాలన కోసమే స.హ. చట్టం

**- సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు**




**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 22 (జనం సాక్షి) :** పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ పి.వి. శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో పీఐవో,అపిలెట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, వైష్ణవి మేర్ల, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ , ఎస్పీ శ్రీనివాస్ రావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పీవీ. శ్రీనివాస్ రావు ఆర్టీఐ దరఖా స్తులు, ఫిర్యాదులపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ యాక్ట్ లో 31 సెక్షన్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం స.హ. చట్టంపై సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కమిషనర్లను శాలువ, మెమొంటోలతో కలెక్టర్, ఎస్పిలు సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖా స్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డిఓ అలివేలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై వరి నాట్లు వేసి బిజెపి కార్యకర్తల నిరసన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
రోడ్డు వర్షాలతో అధ్వాన్నంగా మారడంతో బురద మాయమైన రోడ్డుపై బిజెపి నాయకులు, కార్యకర్తలు వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. బీజేపీ నారాయణ పేట మండల శాఖ ఆధ్వర్యం లో బొమ్మను పాడ్ నుండి బోయిల పల్లె వరకు వెంటనే బియి రోడ్డు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు బురదమయం అయిన కారణంగా నారాయణ పేటకు వెళ్ళే విద్యార్థులకు, గర్భిణులకు ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తాత్కాలికంగా మట్టి వేసి ప్రజలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారి రాములుకు ఫోన్ ద్వారా తెలిపారు. వీలైనంత త్వరలో ఎమ్మెల్యే బీటీ రోడ్డున వెంటనే పూర్తి చేయాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్న ప్ప యాదవ్, సాఖ ప్రవీణ్, రవి, చాకలి రామకృష్ణ, భాస్కర్ యాదవ్, పెంటప్ప, అబంగాపూర్ నర్సింలు, కావలి నరసింహులు, సంతోష్, చాకలి నవీన్, రాము, వడ్ల కిషోర్, సంఘ శేఖర్, సంఘ అరవింద్ పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ మక్తల్ సహకారంతో
## మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**మక్తల్, ఆగస్టు 22 (జనంసాక్షి)**
లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సహకారంతో శుక్రవారం నిర్వహించిన బ్రహ్మ కుమారీస్ మెగా రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. రాజయోగిణి ప్రకాశమణి దాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా విశ్వ బంధుత్వ దినోత్సవం పేరిట లయన్స్ క్లబ్ మక్తల్ భీమా సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం లో దాదాపు వంద యూనిట్లు రక్తం సేకరించినట్లు బ్రహ్మ కుమారీస్ సంతోషి దీదీ తెలిపారు. భారతదేశంలో రక్త కొరత తీవ్రంగా ఉందని, ఇండియా, నేపాల్ కలిపి ఒకేరోజు లక్ష యూనిట్ల రక్తం సేకరించడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టామని చెప్పారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మక్తల్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, జోన్ చైర్మన్ నూగురు జైపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు డాక్టర్ శ్రీరామ్, ఎ.రవి కుమార్, కోళ్ల వెంకటేష్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, కట్టా వెంకటేష్, సాయి జ్యోతి వెంకటయ్య, డాక్టర్ రాజేష్ గౌడ్, వాకిటి రమేష్, భార్గవ్ రాజా, నాయకులు రాయికోడ్ ఆనంద్, పోగుల కిష్టప్ప, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు స్వాగతం పలికిన టౌన్ బిల్డర్లు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ నర్సయ్యకు టౌన్ బిల్డర్ సిద్ది వెంకట్ రాములు ఆధ్వర్యంలో శుక్రవారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిరణ్,ప్రశాంత్,రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజా బహదూర్ వెంకటరామా రెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 22 (జనం సాక్షి ):**
రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి 156 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నగరం, పద్మావతి కాలనీలో గ్రీన్ బెల్ట్‌లో ఉన్న రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవడానికి ఎలాంటి వసతులు లేని సమయంలోనే హైదరాబాద్‌లో కులమతాలకు అతీతంగా హాస్టల్ నిర్మించి పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారని, మహిళలు



చదువుకుంటే సమాజం బాగుపడుతుందని భావించి, 100 సంవత్సరాల క్రితమే రెడ్డి మహిళా కళాశాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వారి ప్రేరణతో మహబూబ్ నగర్‌లో నిర్మించిన రెడ్డి హాస్టల్ ఇప్పుడు బిబిఐటి కళాశాలకు తాత్కాలిక భవనంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యా నిధికి చేయూతనిచ్చి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, పాల మూరు రెడ్డి సేవ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరి రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహ్మారెడ్డి, సహాధ్యక్షులు ధనుంజయరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రా మిరెడ్డి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా 'పనుల జాతర'



**శ్రీరంగాపూర్ ఆగస్టు 22 (జనం సాక్షి ):** శ్రీరంగాపూర్ మండల పరిధిలో కంబాలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేసిన పనులు మేకల హరీష్ పౌల్ట్రీ ఫార్మ్‌కి ముగ్గు వేయడం, మేకల వెంకటయ్య పశువుల షెడ్ ని ప్రారంభించారు. గ్రామంలో ఉత్తమ సేవలు అందించిన శానిటేషన్ వర్కర్ జే తిరుపతయ్య, అలాగే ఉపాధి హామీ పథకంలో ఉత్తమ సేవలందించిన చింతకుంట చంద్రయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, గ్రామ పెద్దలు ఎల్ల స్వామి, వెంకటయ్య,మల్లేష్, పురేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### జాజాపూర్‌లో
## పల్లె పనుల పండగ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట మండలం జాజాపూర్‌లో శుక్రవారం ఉపాధి హామీ పల్లె పనుల సంబరాలు ఘనంగా నిర్వహించారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్నిక రెడ్డి ఆదేశాల మేరకు ఊరూరా పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద మన్నె విజయకుమార్ లబ్ధి పొందిన గేదెల షెడ్డును జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత కుమార్ ప్రారంబించారు. స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, టెక్నీకల్ అసిస్టెంట్ ప్రవీణ్, పంచాయతీ సెక్రటరీ సుమ రెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు.



# పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఊట్కూరు మండలం పెద్ద జట్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పక్కనే ఒక చిన్న రేకుల షెడ్‌లో మధ్యాహ్న భోజనానికి వంట వండుతుండటం చూసి అసహనం వ్యక్తం చేశారు. వంట గది అపరిశుభ్రంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారని వారికి ఇంత చిన్న షెడ్డులో అపరిశుభ్రత మధ్య వంట వండటం ఏమిటని పాఠశాల హెచ్ ఎంను నిలదీశారు. వెంటనే వంట గదితో పాటు పాఠశాల ఆవరణను శుభ్రం చేయించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకున్న కలెక్టర్ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ తప్పనిసరిగా మెను ప్రకారమే మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు అందించాలన్నారు. అయితే పాఠశాల ముందు భాగం, వంట గది స్థలం ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, వివాదంలో ఉందని హెచ్ఎం కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, అక్కడే ఉన్న గ్రామ పెద్ద ఒకరు ఆ స్థలాన్ని సదరు స్థల యజమాని పాఠశాలకు ఇచ్చేందుకు అనుకూలంగా ఉన్నారని కలెక్టర్‌కు తెలపడంతో ఆ సర్వే నంబర్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని ఏడో తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసు కున్నారు. భోజనానికి ముందు అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వర్షాకాల సీజన్ కావడంతో అంటు వ్యాధులు, జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. తర్వాత పదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడుతూ ఎఫ్ఏ – 1పరీక్ష ఎలా రాశారని, ఏ సబ్జెక్ట్ హార్డ్‌గా ఉందని విద్యార్థులను అడిగారు. ఎక్కువ శాతం విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్ట్ హార్డ్ గా ఉందని తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఇప్పటి నుంచి ఇంగ్లీష్ క్లాస్ లో మెరుగైన బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు. గతే దాది పదో తరగతి ఫలితాలు, పాఠశాలలో మొదటి ర్యాంకు ఎవరికి వచ్చిందని కలెక్టర్ ప్రశ్నించగా 560 మార్కులతో శిరీషా అనే అమ్మాయి పాఠశాల ఫస్ట్ గానే కాకుండా మండల టాపర్‌గా, జిల్లాస్థాయిలో రెండో స్థానంలో నిలిచిందని ఉపాధ్యాయులు తెలి పారు. శిరీషా మాదిరిగానే ఈ సారి పదో తరగతి పరీక్షల కోసం అందరూ కష్టపడి చదవాలని, పండగలు ఉన్నా యని ఎక్కువ రోజులు పాఠ శాలకు సెలవు పెట్టవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వచ్చే నెల నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని, ఆ తరగతు లకు అందరూ తప్పక హాజరు కావాలన్నారు. గతేదాది సాధించిన వంద శాతం ఫలితాలను ఈ సారి కూడా సాధించాలని కలెక్టర్ సూచించారు.

# పేటలో గణేష్ మార్గ్‌ను పరిశీలించిన అధికారుల బృందం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే కొండ రెడ్డి పల్లి చెరువు, గణేష్ మార్గ్‌ను పరిశీలించి ముందస్తు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు తెలిపారు. కొండ రెడ్డి పల్లి చెరువు నుండి జిల్లా కేంద్రంలోని గణేష్ మార్గ్‌ను మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్, గుడ్‌లక్ కమాన్, హజారి హొటల్, మాసుమలీదర్గా, అంబా భవాని టెంపుల్, చౌడేశ్వరి టెంపుల్, కాలమ్మ గుడి, ఉట్కూర్ మజీద్ మెయిన్ రోడ్, ఓల్డ్ బస్టాండ్ తదితర మార్గంలో అధికారుల బృందం పరిశీలించి రోడ్డుపై గుంతలు ఉన్నచోట మరమ్మతులు చేయాలని, రోడ్డుపైన విద్యుత్ వైర్లు, కేబుల్ వైర్లను తొలగించాలని, రోడ్డుకు అడ్డంగా ఉండే చెట్లను కొమ్మలను తొలగించాలని అధికారులకు ఆర్డిఓ రామచందర్, డిఎస్పి లింగయ్య తెలిపారు. కొండ రెడ్డి పల్లి చెరువు వద్ద నిమజ్జనం సమయంలో రెండు క్రేన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. వినాయక నిమజ్జనం మార్గంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీఎస్పీ పోలీసులకు తెలిపారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సదుపాయం కల్పించాలని, గణేష్ శోభయాత్రలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించారు. అలాగే శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీస్ విభాగం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డిఎస్పి తెలిపారు. గణేష్ నిమజ్జనం శాంతియుత, భద్రత వాతావరణంలో పూర్తి చేయడమే తమ లక్ష్యమని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, విద్యుత్, మున్సిపల్, ఫిషరీస్ తదితర అధికారుల బృందం పాల్గొ న్నారు.

## గణేష్ మార్గ్‌ను పరిశీలించిన అధికారుల బృందం



**మక్తల్, ఆగస్టు 22 (జనంసాక్షి) :** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు మక్తల్ పోలీస్ అధికారులు సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, తాసిల్దార్, యంపిడిఒ, మున్సిపల్, విద్యుత్, అధికారుల బృందం మక్తల్ గణేష్ మార్గ్ ను పరిశీలించి ఆ మార్గంలో ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. గణేష్ విగ్రహాలు వెళ్లే రూట్ లో విద్యుత్ వైర్లు, కేబుల్ వైర్లు, ఇంటర్నెట్ వైర్లు, చెట్ల కొమ్మలు అడ్డు రాకుండా వాటిని తొలగించాలని, రోడ్డుపై గుంతలను ప్యాచ్ వర్క్ చేయాలని సిఐ రామ్ లాల్ తెలిపారు. అలాగే గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే సమయంలో ప్రార్థన మందిరాల వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్ దగ్గర బ్యారి కేట్స్ ఏర్పాట్లు, చెరువు చుట్టూ క్లీనింగ్, క్రేన్, లైటింగ్ ఏర్పాటు తదితర విషయాల గురించి చర్చించి పై అధికారులకు తెలిపి ముందస్తు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## విద్యార్థి సంఘాల నాయకుల మధ్య వాగ్వాదం

**మక్తల్, ఆగస్టు 22 (జనంసాక్షి)**



మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్యు విద్యార్థి సంఘానికి సంబంధించిన అజయ్ విద్యార్థులను కలవడానికి ప్రయత్నం చేయగా విద్యార్థులు ఆ సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారితో కలవడానికి అనుమతించలేదు. విద్యార్థి సంఘంలో ఉంటూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం ఆశతో ఉత్తరప్రదేశ్లో ప్రొఫెసర్ హత్య చేయడం కోసం సుఫారి తీసుకున్న విషయంలో ఆధారాలతో సహా అరెస్టు చేయబడిన విద్యార్థి సంఘం నాయకుడి గురించి వారు ప్రశ్నించారు. ఇలాంటి విద్యార్థి సంఘాలను కళాశాలలోకి అనుమతించమని తేల్చి చెప్పారు. ఆ విషయంలో ఎబివిపి, కళాశాల విద్యార్థులు పిడిఎస్యు విద్యార్థి సంఘాల నాయకున్ని అడ్డుకున్నారు. విద్యార్థులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ అలాంటి సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలను కళాశాలలోకు రానివ్వమని ఇలాంటి సంఘ విద్రోహ నాయకులు సంఘాల పట్ల సానుకూల వైఖరి చూపే ప్రసక్తే లేదని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలు, అధ్యాపకులు ఇలాంటి సంఘాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు కలగచేసుకుని ఇరువురిని శాంతింపచేసి పంపించారు.

## గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ



**మానవపాడు, ఆగస్టు 22 (జనం సాక్షి) :** వడ్డేపల్లి మున్సిపాలిటీ వెంకటరామ్ నగర్ గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి పనుల జాతర కార్యక్రమములో భాగంగా.. రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం భూమి పూజ నిర్వహించారు. వడ్డేపల్లి ఎంపీడీవో రామకృష్ణ, వడ్డేపల్లి పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి హరిత, ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోయ ఆంజనేయులు, ఎల్లప్ప, నరసింహారెడ్డి, సంఘాల శంకర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు,తిప్పన్న, మదస్వామి,లింగన్న, కృష్ణ,శీను, రాము, శీను, తదితరులు పాల్గొన్నారు

## జూరాల ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- అనుగొండ మాజీ సర్పంచ్ గడ్డం రమేష్**

**మక్తల్, ఆగస్టు 22 (జనంసాక్షి)**

మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతోనే జూరాల ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారమని అనుగొండ మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ అన్నారు. మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనుగొండ మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ మాట్లాడుతూ త్వరలోనే గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కృషి మరువలేనిదని అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే సహకారంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనుగొండ గ్రామానికి నూతన ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో 42 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కొసం టెండర్ పనులు పూర్తి చేసి త్వరలోనే భూమి పూజ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అక్కడ కనీస మౌలిక వసతులు ఉన్నత హై స్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ, వెటర్నరీ హాస్పిటల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, సీసీ రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, తాగునీరు పనులు పూర్తి చేసి మోడల్ గ్రామంగా పూర్తి చేయుట కు అనుక్షణం కృషి చేస్తున్న మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే అంకెన్ పల్లి, దాదన్ పల్లి గ్రామ ల ప్రిలిమినరీ నోటిఫికేషన్ వేసి వారికి కూడా సత్వర న్యాయం చేయుట కోసం మంత్రి కృషి చేస్తున్నందుకు ఈ గ్రామాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.





## మతిస్థిమితం లేని మహిళ దాడిలో వృద్ధుడి మృతి

**ఊర్కొండ ఆగస్టు 22 (జనం సాక్షి)**



మతిస్థిమితం లేని మహిళా దాడి చేయడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మి దేవమ్మ వివహితురాలు ఇద్దరు కుమారులు ఉన్నారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో భర్త ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం వదిలిపెట్టడంతో ఆమె తల్లి వద్దనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నది. ఆమె ఇద్దరు కుమారులు సైతం భర్త వద్దె హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. గురువారం రాత్రి గ్రామానికి చెందిన గుర్రంపల్లి రాములు (65) గ్రామ కావలి కారుడి (విఆర్ఏ)గా విధులు నిర్వహిస్తున్నారు. కిరాణం షాపు వద్దకు వెళ్లి మహిళా ఇంటి ముందర ఉన్నటువంటి రోడ్డు గుండా కాలినడకన వస్తున్న క్రమంలో మహిళ మాటలు కలిపి మాట్లాడుతూ వెంట తెచ్చుకున్న కట్టెతో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయం కావడం జరిగింది. కుటుంబ సభ్యులు వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి కుమారుడు కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎసై పేర్కొన్నారు. శుక్రవారం రోజు ఘటనా స్థలానికి కల్వకుర్తి డిఎస్పి వెంకటరెడ్డి, సీఐ నాగార్జున పరిశీలించారు అనంతరం నిందితురాలుని అదుపులో తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కృష్ణ మండల బీఎస్పీ కార్యవర్గం నియామకం

**కృష్ణ, ఆగస్టు 22 (జనం సాక్షి):** కృష్ణ మండల బీఎస్పీ కమిటీని శుక్రవారం నియమిస్తూ నియామక పత్రం బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ అందజేశారు. బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఆధ్వర్యంలో కృష్ణ మండల కమిటీ ఎన్నిక తో పాటు నియామక పత్రం అందచేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ విశిష్ట అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కోశాధికారి నేరటి మల్లికార్జున మాలరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవి నరసింహ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారాం అసెంబ్లీ పరిధిలో ఉన్న అన్ని మండలాల కమిటీల నియామకంల్లో భాగంగా కృష్ణ మండల కమిటీనీ నీయమకంతో పాటుగా నియమాకా పత్రాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. అలాగే పార్టీ కండవలతో సన్మానించి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీలో సబ్బండా వర్గాలకు అవకా శాలు ఇవ్వడం ప్రత్యేకత అని అన్నారు. బహుజనుల కోసం ఉన్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. కృష్ణ మండల కమిటీ అధ్యక్షులుగా చేగుంట మారెప్ప,ఉపాధ్యక్షులు గుడె బల్లూరు కావలి తిరుపతి, కార్యదర్శి గుడెబల్లూర్ జి రవి, ప్రధాన కార్యదర్శి ముడుమాల్ బోయ రవి ,కోశాధికారి చేగుంట బస్వారాజ్ ,సోషల్ మీడియా కన్వీనర్ చేగుంట ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ మక్తల్ మండల అధ్యక్షులు జె భీమేష్ హిందూపూర్ వై అనిల్ మహాదేవ్ అశోక్ అంజి వెంకటేష్ అసెంబ్లీ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మోటార్ వెహికల్ స్టోర్ రూముల ఆధునికరణ

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**





**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 22 (జనం సాక్షి)** మోటార్ వెహికల్ స్టోర్ రూములను ఆధునికరించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ స్టోర్, మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ గతంలో ఉన్న ఆర్.ఐ. స్టోర్, మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లు శిథిలావస్థకు చేరుకో వడంతో ప్రత్యేక దృష్టి సారించి వాటిని ఆధునిక రించడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. ఈ స్టోర్‌లు సిబ్బందికి అందించే కిట్స్, విధి నిర్వహ ణలో వినియోగించే కిట్స్, టెంట్స్, క్రీడా సామాగ్రిని సురక్షితంగా భద్రపరచడానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను ఆధునికరించడం వలన జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలకు కావలసిన అన్నిరకాల విడిభాగాలను భద్రపరచడమే కాకుండా, పూర్తి స్థాయి వర్క్‌షాప్‌గా కూడా తీర్చిదిద్దినట్లు తెలియజేశారు. అనుభవజ్ఞులు, వృత్తిరీత్య నైపుణ్యం గల సిబ్బంది వాహనాలను సకాలంలో మరమ్మత్తు చేయగలుగు తారన్నారు. ఈ స్టోర్‌లను నీట్‌గా మెయింటెన్ చేస్తూ సిబ్బందికి అందించవలసిన కిట్ ఆర్టికల్స్ సకాలంలో అందించే విధంగా చూడాలని, మోటార్ వెహికల్ సంబంధించి (నూతన, పురా తన) విడిభాగాలను జాగ్రత్తగా భద్రపరచలాని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎ.ఆర్. డి.ఎస్.పి. నరేందర్, ఆర్.ఐలు రామారావు, రాజశేఖర్ రెడ్డి, డానియేల్, శ్రీనివాస్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిఖార్సయిన కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

**రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం**

**బీఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**



**ఉప్పునుంతల జనం సాక్షి :** నిఖార్సయిన కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అని బిఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉప్పునుంతల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు తులసీరాం, ఎడ్ల నర్సింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, నాయకులు కట్టా గోపాల్ రెడ్డి, బాలు నాయక్, శోభన్ రెడ్డి, శంభు భాస్కర్, వెంకటయ్య, మల్లయ్య, కృష్ణయ్య, సవేందర్ సింగ్, సంతోష్ రెడ్డి, లింగమయ్య, ఖాజా, సుల్తాన్, అడ్వకేట్ గుజ్జ సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, కృష్ణయ్య, భగవంత్, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, బాలస్వామి, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాధవానంద స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**లిరంగంపేటలో టపాసులు కాల్చి మాజీ ఎమ్మెల్యే కు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**



**కొల్చారం, ఆగస్టు 22 (జనంసాక్షి)** ఆరు నెలల తర్వాత మొదటిసారిగా కొల్చారం మండలం పర్యటనకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి రంగంపేటలో ఘన స్వాగతం పలికారు. చతుర్మాస దీక్షలో ఉన్న రంగంపేట మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామిని శుక్రవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి లు ఆశ్రమంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని గురుపాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండె శస్త్ర చికిత్స అనంతరం మొదటిసారిగా మండల పర్యటనకు వచ్చిన మదన్ రెడ్డికి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రంగంపేట బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున టపాసులు కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, నర్సాపూర్ సహకార సంఘం చైర్మన్ రాజు యాదవ్, అప్పాజీపల్లి, రంగంపేట ,పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ లు నాయిని వెంకట్ గౌడ్ గజిని, బండి సుజాత రమేష్, గడ్డమీది నరసింహులు, రంగంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు అధ్యక్షుడు గొండ కృష్ణ,కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్, సాయగౌడ్, రంగంపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంజరి మల్లేశం, దుర్గేష్ గౌడ్, రవీందర్ గౌడ్, టేక్మాల్ నాగరాజు,లలిత, నగరం నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

**కార్యకర్తల్లో జోష్ నింపిన మాజీ ఎమ్మెల్యే పర్యటన:** స్థానిక సంస్థలు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తన గుండె ఆపరేషన్ తరువాత మొదటిసారి కొల్చారం మండలం రంగంపేటకు వచ్చిన మదన్ రెడ్డి పర్యటన స్థానిక కాంగ్రెస్ నాయకుల్లో జోష్ నింపింది. కొల్చారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా హాజరయ్యారు. ఆరు నెలల తర్వాత తమ అభిమాన నాయకుడు రావడంతో రంగంపేటలో కార్యకర్తలు టపాసులు కాల్చి మదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.



## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**- డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగే రమేష్,**

**కొల్చారం, ఆగస్టు 22 (జనంసాక్షి) :** రైతులకు మన గ్రోమోర్ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు అందించి గుర్తింపు పొందాలని డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగే రమేష్ మన గ్రోమోర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం రంగంపేటలో మాజీ సి డి సి మాజీ చైర్మన్ రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత నరేందర్ రెడ్డి తో కలిసి మన గ్రోమోర్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి మన గ్రోమోర్ కేంద్రం ద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గించి రైతులకు పంటల సాగులో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించి రైతులు ఆర్థికంగా ఎదిగేలా మన గ్రోమోర్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగాయిపేట ఎఫ్ పి ఓ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సీఈవో కుమార్, రంగంపేట సహకార సంఘం సీఈఓ నవీన్, గ్రోమోర్ సెంటర్ ఎంప్లాయిస్ అయిన ఏరియా మేనేజర్ శంకర్ ఏరియా మార్కెటింగ్ మేనేజర్ శ్రీశైలం గ్రోమో సంస్థ ఉద్యోగులుగా రిటైల్ స్టోర్ మేనేజర్ మల్లికార్జున్ , అకౌంటెంట్ శివకుమార్ , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రంగంపేట పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో సొంత నిధులతో గడ్డి మందు, దోమల మందు పిచికారి చేయించిన యువకుడు



**కొల్చారంచ ఆగస్టు 22 (జనం సాక్షి)** కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమల మందు పిచికారి చేయించారు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో గ్రామంలో దోమలు పెరిగిపోవడంతో యూత్ కాంగ్రెస్ నాయకులు నెల్లి రాజు తన సొంత ఖర్చులతో దోమల మందు స్ప్రే చేస్తున్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టాల బాలరాజు, ప్రశాంత్, గురు ప్రసాద్, మనోహర్, అనిల్, రమేష్, రాములు, కమ్మరి మల్లేశం, గుడారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరణ

**చిలప్ చేడ్, ఆగస్టు 22 (జనంసాక్షి) :** జననీ జన్మభూమి స్వర్గం కన్నా గొప్పవి, తాను పుట్టిన నేలతల్లి రుణం తీర్చుకోనే అవకాశం అందరికీ రాదు. అలాంటి అవకాశం రావటం నాకు గొప్ప అదృష్టం అని చెప్పిన సమృదయులు మృదుస్వభావి వృత్తిని దైవంగా భావించి నిబద్ధతతో పనిచేసే మంచి మనసున్న మా ఉపాధ్యాయుడు దాండిగె రమేష్ తను పుట్టిన మండలంలోని గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా జిల్లా పరిషత్ పాఠశాల చందూరులో చిలప్ చేడ్ ఉన్నతపాఠశాలలో దానమూర్తి ఎంఈఓ గౌరవనీయులు విట్టల్ ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ చిలప్ చేడ్ మండలంలో మొత్తం ఆరు ఉన్నత పాఠశాలలు ఉన్నప్పటికీ చండూర్, చిలప్ చేడ్ ఉన్నత పాఠశాలలో ఇద్దరూ ప్రధానోపాధ్యాయులు ఖాళీగా ఉండడంతో ఆ రెండు పోస్టులు కూడా నేడు భర్తీ కావడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందూరు, చిలప్ చేడ్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మండలంలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# గ్రామీణ క్రీడా స్ఫూర్తిని పెంచడమే ఈషా గ్రామోత్సవం లక్ష్యం

**నేడు సంగారెడ్డిలో ఈశా గ్రామోత్సవం క్రీడా పోటీలు**

**పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలు**

**క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు పురస్కారం**

**ఈషా గ్రామోత్సవం పోటీలకు హాజరుకానున్న కలెక్టర్, ఎస్పీ**











**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 22 (జనం సాక్షి)**
గ్రామీణ భారత క్రీడా స్ఫూర్తి పెంచడానికి ఈశా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఈషా అవుట్ రీచ్ వాలంటరీ పవన్, సుభాన్, వసుధ, మనోజ్, సుమలతలు తెలిపారు. ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న దక్షిణ భారత దేశం లోనే అతిపెద్ద క్రీడా ఉత్సవం, ఆగస్టు 23, 24 తేదిలలో సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా పోటీలలో పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే జట్లను ఉచితంగా నమోదు చేసుకుని పాల్గొనవచ్చుని తెలిపారు. గెలిచిన మొదటి నాలుగు జట్లకు నగదు బహుమతి కూడా ఉంటుంది. పోటీలను వీక్షించడానికి వచ్చే ప్రజలు కూడా సరదా ఆటలు ఆడుతూ వేడుకలో పాల్గొనవచ్చుని తెలిపారు. 2004లో క్రీడా వేడుక ఈశా గ్రామోత్సవంను సద్గురు ప్రారంభించిడం జరిగిందన్నారు. ఈశా గ్రామోత్సవం క్రీడల ప్రధాన లక్ష్యం గ్రామీణ భారత స్ఫూర్తిని పెంపొందించడం కోసం క్రీడలను మాధ్యమంగా ఎంచుకోవడం జరిగింద న్నారు. ఈషా గ్రామో త్సవం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఈ. ప్రావీణ్య, డీఈవో వెంకటేశ్వర్లు, సదాశివపేట ఏపీఎం కొమ్మూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

**ఆటగాళ్లందరూ ఒకే గ్రామానికి చెందిన వారై ఉండాలి**
ఈశా గ్రామోత్సవం క్రీడలలో పాల్గొనే జట్టు ఒకే గ్రామానికి చెందినవారై ఉండాలి. ఇదే గ్రామోత్సవానికి ఉన్న ప్రత్యేకత. ఈ టోర్నమెంట్ ప్రొఫెషనల్ ఆటగాళ్ల కోసం కాదు, ప్రతి ఒక్కరినీ ఆటలలో ప్రోత్సహించే వేదిక కావాలన్నదే లక్ష్యం. సామాజిక స్పృహ ఇంకా ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంచడమే లక్ష్యంగా ఈ క్రీడా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు.

**30 వాలీబాల్, 12 త్రోబాల్ రిజిస్టం**
ఇప్పటి వరకు పురుషులకు వాలీబాల్ 30 జట్లు, మహిళలకు త్రోబాల్ 12 జట్లు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈషా క్రీడా పోటీలు క్లస్టర్, డివిజనల్, ఫైనల్ 3 దశల్లో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జెట్లకు మెరిట్ సర్టిఫికెట్, నగదు బహుమానం ఉంటుంది, అలాగే మొదటి రెండు జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ కూడా ఉంటుంది.

**విజేత జట్లకు నగదు బహుమతులు :** ఈషా గ్రామోత్సవం పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.10 వెలు, రెండవ బహుమతి రూ. 7 వెలు,మూడవ బహుమతి రూ. 5 వెలు, నాల్గవ బహుమతి రూ. 3 వెలు నగదుతో పాటు మెరిట్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు.

## విద్యుత్ ఘాతుకానికి ఎద్దు మృతి

**రేగోడు, ఆగస్టు 22 (జనంసాక్షి):**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కాడి ఎద్దు మృతి చెందిన సంఘటన రేగోడు మండల కేంద్రమైన రేగోడ్‌లో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. రేగోడు గ్రామానికి చెందిన బాధిత రైతు నాగరాజు గౌడ్ రోజు మాదిరిగానే ఏద్దును పొలం వద్ద మేతకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో పొలం పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ పార్మర్ వైపు వెళ్లడంతోఎద్దుచెందిందని తెలిపాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 80 వేల వరకు ఉంటుందని ఎద్దు మృతి పట్ల ఆర్థికంగా నష్టపోయానాని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు నాగరాజు కోరారు.



## శ్రావణమాసం సామూహిక వరలక్ష్మీ వత్రాలు



**నారాయణఖేడ్ ఆగస్టు 22 (జనం సాక్షి)**
చివరి శుక్రవారం పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు సామూహికంగా లలిత సహస్ర పారాయణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాతకు అత్యంత వైభవంగా అలంకరించి పూజా హారతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు మలమంచి మోహన్ జోషి మాట్లాడుతూ శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతాన్ని చేయడం వల్ల కలిగే ఫలాలను ప్రయోజనాలను వివరించారు. అనంతరం సంగారెడ్డి చెందిన రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని వితరణ చేశారు. వరలక్ష్మి వ్రతాలలో పాల్గొన్న మాతృమూర్తులకు నారాయణ గారి చెందిన ఉపాధ్యాయ దంపతులు విజయకుమార్ భారతిల సౌజన్యంతో పూజా సామాగ్రిని అందించారు ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా మాతృమూర్తులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రావణమాసం సామూహిక వరలక్ష్మీ వత్రాలు

**నారాయణఖేడ్ ఆగస్టు 22 (జనం సాక్షి)**
చివరి శుక్రవారం పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు సామూహికంగా లలిత సహస్ర పారాయణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాతకు అత్యంత వైభవంగా అలంకరించి పూజా హారతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు మలమంచి మోహన్ జోషి మాట్లాడుతూ శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతాన్ని చేయడం వల్ల కలిగే ఫలాలను ప్రయోజనాలను వివరించారు. అనంతరం సంగారెడ్డి చెందిన రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని వితరణ చేశారు. వరలక్ష్మి వ్రతాలలో పాల్గొన్న మాతృమూర్తులకు నారాయణ గారి చెందిన ఉపాధ్యాయ దంపతులు విజయ కుమార్ భారతిల సౌజన్యంతో పూజా సామాగ్రిని అందించారు ఈ కార్యక్రంలో 100 మందికి పైగా మాతృమూర్తులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణలు కాకుండా కాపాడాలి

**- తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు**



**కొల్చారం, ఆగస్టు 22 (జనం సాక్షి)**
కొల్చారం మండలం ఎనగండ్ల శివారులోని రైతు వేదిక సమీపంలో సర్వేనెంబర్ 60, 29లలోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా కాపాడాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు హరీష్ ఆధ్వర్యంలో ఎనగండ్ల గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు శుక్రవారం కొల్చారం తహసిల్దార్ శ్రీనివాసచారికి వినతి పత్రం సమర్పించారు. ఎనగండ్ల గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 60, 29లో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కొందరు, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కలిసి ప్రభుత్వ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని తహసిల్దార్ కు ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు కొరబోయిన శివప్రసాద్, ఓగ్గు మహేష్ యాదవ్, మన్నే సుభాష్, కుసంగి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**- కొండాపూర్ మాజీ సర్పంచ్ గంజి సంగమేశ్వర్**

**రేగోడ్,ఆగస్టు22 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం పాటుపడే ప్రభుత్వమని కొండాపూర్ మాజీ సర్పంచ్ గంజి సంగమేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధిలో 2025 ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా ఉపాధి హామీ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పనుల్లో నిర్వహించిన మొక్కలకు మార్కౌట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దశరథ్, కార్యదర్శి అశోక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## లోగో రివైల్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్ ఆగస్టు 22 (జనం సాక్షి)**
శ్రీ రంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో వెంకటాపూర్ వెళ్లే రోడ్డు ప్రక్కన గోల్డెన్ యూత్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ లోగో రివైల్‌ను శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఎస్సి పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రమేష్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న,తెరాస ఉద్యమ నాయకులు జె పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు బి కురుమయ్య, అంబేద్కర్ కాలనీవాసులు ఎస్ చంద్రయ్య, కే ఆంజనేయులు,ఎస్సి పెడరేషన్ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు జె లక్ష్మణ్, ఎస్సి పెడరేషన్ పట్టణ అధ్యక్షులు కే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపు బంగారు మైసమ్మ బోనాలు






**జడ్చర్ల, ఆగస్టు 22 (జనంసాక్షి):**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట డాక్ బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు ఆదివారం బోనాల పండుగ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ భక్తులు కోరిన కోరికలు తీర్చే శ్రీ బంగారు మైసమ్మ తల్లికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో బోనాలను సమర్పించి మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ మహోత్సవంలో పట్టణ ప్రజలు, అమ్మవారి భక్తులు, మహి ళలు, యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరై బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం

**ఉప్పునుంతల, జనం సాక్షి :** కాంసాన్పల్లి గ్రామంలోని సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన గ్రామ యువత వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పలు సమస్యలపై వారికి వినతి పత్రం అందజేయడం జరిగిందని కంసాన్పల్లి యూత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీకటి వాగుపై బ్రిడ్జి వంతెన నిర్మించాలి, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు వచ్చిందని, నూతన భవనం మంజూరు చేయాలని పలు సమస్యలపై విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈత చెట్ల పెంపకానికి డ్రిప్పు బోరు మంజూరు చేయండి

### మంత్రికి కల్లు గీత కార్మికుల వినతి పత్రం

**సంగారెడ్డి, ఆగస్టు 22 (జనం సాక్షి)**
ఈత చెట్ల పెంపకానికి డ్రిప్పు బోరు మంజూరు చేయలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనార్సిహ కు వినతి పత్రం అందజే శారు. శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన లో భాగంగా మునిపల్లి మండలానికి వచ్చిన సందర్భంగా కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రమేష్ గౌడ్ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు.

ముందుగా మునిపల్లి పెద్ద చెరువు కట్టకు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈత చెట్లు నాటే కార్యక్రమాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి





జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి ఈత చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఈత చెట్ల పెంపకం కోసం డ్రిప్పు బోరు మంజూరు చేయాలని ఈత చెట్లు ఉన్న ప్రభుత్వ భూమిని సొసైటీకి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సొసైటీ సభ్యులు. ఆర్. నరేందర్ గౌడ్, నరసింహ గౌడ్, నాగరాజు గౌడ్, సంతోష్ గౌడ్, అశోక్ గౌడ్, రాజు గౌడ్, ప్రభుగౌడ్, ఎల్లగౌడ్, అంజాగౌడ్, సుభాష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

**– 24న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్**

**సంగారెడ్డి, ఆగస్టు 22 (జనం సాక్షి)**
బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 24న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి రాజంపేట రోడ్డులో గల బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రంలో "విశ్వ బంధుత్వ దివసము సందర్భంగా" నిర్వహిస్తున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను విజయవంతం చేయాలని కోరారు. అలాగే బ్రహ్మకుమారీ సేవ కేంద్రం జోగిపేటలో ఈ నెల 23న జహీరాబాద్‌లో 25 న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## మెమొరాండం అందజేసిన బిజెపి నాయకులు

**కౌడిపల్లి ఆగస్టు 22, (జనంసాక్షి)**
బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ జిల్లా, కౌడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, ఒబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చేష్ యాదవ్, లు మాట్లాడారు. రైతులకు పంట నష్టపరిహారం అందించాలని, ఇళు కోల్పోయిన బాధితులకు గృహాలు మంజూరు చెయ్యాల న్నారు. బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, ఒబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్



గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ పటేల్, యువమోర్చ మండల అధ్యక్షుడు రవి, గొల్ల పాపయ్య, గొల్ల మల్లేశం, కుమార్, కొమురయ్య, కట్ట బిక్షపతి, గొల్ల బిక్షపతి, శ్రీకాంత్, శంకర్, లక్ష్మయ్య, మల్లేశం లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మంచినీటి డిస్పెన్సర్ అందించిన పూర్వ విద్యార్థులు

**నంగునూరు, ఆగస్టు 22 (జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు శుక్రవారం తాగునీటి డిస్పెన్సర్ తో పాటు పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందించారు. 1984-85 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు గత నెల 27వ తేదీన నలభై వసంతాల వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులకు పాద పూజ నిర్వహించారు. తమకు చదువు చెప్పి చనిపోయిన గురువులతో పాటు, తమతో చదువుకుని మరణించిన విద్యార్థుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకార్థం పాఠశాలకు 1984-85 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మంచినీటి డిస్పెన్సర్‌ను పాఠశాలకు తీసుకెళ్లి అందించారు. పాఠశాల గ్రంథాలయానికి ఆక్స్ ఫోర్డ్ అడ్వాన్స్డ్ డిక్షనరీ, శంకరనారాయణ డిక్షనరీలు, ఇంగ్లీష్, హిందీ, తెలుగు త్రిభాషా డిక్షనరీ, రెన్ అండ్ మార్టిన్ ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, ఆర్ ఎస్ అగర్వాల్ వెర్బల్ నాన్ వెర్బల్ రీజనింగ్, ఆర్ ఎస్ అగర్వాల్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ పుస్తకాలు, స్పెక్ట్రమ్ మోడర్న్ ఇండియన్ హిస్టరీ, తెలుగు



అకాడమీ సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకాలను శుక్రవారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సోషల్ మీడియాలో వృథా చేయకుండా పుస్తకాలను చదవడానికి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కత్తుల లక్ష్మారెడ్డి, పాతూరి శ్రీనివాసరెడ్డి, వెంకయ్యగారి ధర్మారెడ్డి, గాడిపల్లి రవీందర్ రెడ్డి,బొజ్జ సత్యనారాయణ, యాంసాని వెంకట సురేశ్ కుమార్, దేవులపల్లి పరశు రాములు, దాసరి రాజయ్య, వలపురెడ్డి మల్లారెడ్డి, బూసిరెడ్డి నరోత్తమ రెడ్డి, కత్తుల మల్లారెడ్డి, పాలెపు నర్సింలు, తాళ్ళ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, కన్యాలాల్, కొత్తపల్లి రవి, నగేశ్, అంబిక, వంశీకృష్ణ, రాంగోపాల్ రెడ్డి, రాజమౌళి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహంకాళి దేవాలయంలో


## సామూహిక కుంకుమార్చన



**నంగునూరు, ఆగస్టు 22 (జనం సాక్షి)**
మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో రెడ్డి సంఘం, మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మ వారి సన్నిధిలో మహిళలతో సామూహిక కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి శుక్రవారం రోజు అమ్మవారి కుంకుమ పూజ, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలో ప్రజలంతా సుబిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళల గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మహిళలు,రెడ్డి సంఘ సభ్యులు, మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మృత్యురాలుకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి

**శ్రీరంగాపూర్ ఆగస్టు 22 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట స్వామి గారి అమ్మ కీ"శే"రావుల భీసమ్మ గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి గారి వెంట పిఏసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు సర్పంచులు ఆంజనేయులు, వెంకటేశ్వర రెడ్డి, పృథ్వీరాజు, రాధాకృష్ణ, జాలీలు, సుదర్శన్ రెడ్డి,చంద్రయ్య పాల్గొన్నారు.









# పనుల జాతరలో అభివృద్ధి పనులు ప్రారంభం

**నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ**

**మల్దకల్ ఆగస్టు 22 (జనంసాక్షి)**
మల్దకల్ మండలంలోని పాల్వాయి గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025 ప్రారంభోత్సవం సందర్భంగా నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికై గ్రామ మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, ఏఈ బషీర్, మాజీ ఎంపిటిసి ఆర్. ఎల్లప్ప కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, వెంకటన్న,కారం గోవింద్,హాజీ బాషా,వడ్డే గోపాల్,కుర్వ అయ్యప్ప,కుర్వ కిష్టన్న, ఆమీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధి హామీ పథకం కింద పని చేసుకోవాలి**

**- ధరూరు ఎంపీడీవో మంజుల**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 22(జనం సాక్షి) :** ప్రజలు వలస వెళ్లకుండా పనుల జాతర సందర్భంగా జాతీయ ఉపాధి పథకం కింద పనులను చేసుకోవాలని ధరూరు ఎంపీడీవో మంజుల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల – జాతర 2025 కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండల కేంద్రంలోని పార్చర్ల గ్రామ పంచాయతీలో ఎంపీడీవో మంజుల ముఖ్య అతిథిగా హాజరై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సన్మాన కార్యక్రమాలు శానిటేషన్ వర్కర్లకు 100 రోజులు పూర్తి చేసిన వాచర్లకు శాలువతో ఘనంగా సన్మానించారు. కొత్త పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని మంజూరు, ప్రారంభ అనుమతి పత్రము శ్రీనాథ్ నాయుడు తండ్రి వెంకటేష్‌కు పశువుల పాక ప్రొసిడింగ్ అందజేసి కొత్త పనులు భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి ఎండి మస్తాన్, టెక్నికల్ అసిస్టెంట్ అలిమ్ పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు, గ్రామ పెద్దలు గట్టు వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో ముమ్మర పనులు : ఎంపిడిఓ**

**మాగనూర్(జనం సాక్షి):** ఈ ఏడాది ఉపాధి హామీ పనుల పండగలో భాగంగా మండలంలో ముమ్మరంగా పనులు చేపడుతున్నట్లు మా గనూర్ ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మాగనూరు మండల కేంద్రంలో ని పంచాయతీ భవనంలో పనుల జాతర 2025 సంబంధించి ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో ఏపీఓ మన్యం ఉపాధి హామీ పథకంలో చేపట్టవలసిన పనుల గురించి వివరించారు. అనంతరం వంద రోజులు పని కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్ కురువ మారెప్పను శాలు వాతో సన్మానించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఏఇ మారుతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, యువ నాయ కులు దండు ఆనంద్, విబికే బాబు, ఆశ వర్కర్లు సరిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

**నర్వలో పనుల జాతర ప్రారంభం**

**నర్వ ఆగస్టు 22 (జనంసాక్షి):**
నర్వ మండల కేంద్రంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం నర్వలో అంగన్వాడి భవనానికి మండల స్పెషల్ ఆఫీసర్ ఈర్యయా నాయక్ ఈఈ ఉపేందర్ రెడ్డి డిఈ, నర్వ గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శ్రీనివాసులు అగ్రికల్చర్ ఏఈ అఖిల రెడ్డి, ఏఈ ప్రవీణ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా నర్వ మండల కేంద్రానికి 12 లక్షల నిధులతో మంజూరైనటువంటి అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈ గ్రామ సెక్రెటరీ బుచ్చా రెడ్డి,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్,పోలీస్ జగన్మోహన్ రెడ్డి మాదిరెడ్డి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి నర్వ మండల వైస్ ప్రెసిడెంట్ శరణప్ప జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అయ్యన్న,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు చాకలి బాబు,మండల మహిళా సమాఖ్య నాయకులు,రజక సంఘం మండల అధ్యక్షులు చాకలి రవి వివిధ గ్రామాల కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

**పల్లెలు మురిసేలా - ప్రగతి మెరిసేలా**

**- పనుల జాతరలో అన్ని గ్రామాల్లో గ్రామ సభలు**

**- పాల్గొన్న ఎంపీడీవో కృష్ణయ్య, ప్రత్యేక అధికారులు**

**ఊర్కొండ, ఆగస్టు 22 (జనం సాక్షి)**
గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనుల జాతరలో భాగంగా మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శుల ద్వార శుక్రవారం గ్రామసభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టబోయే పనులను వివరాలు ప్రారంభించబోయే పనులకు మార్క్ అవుట్ ఇవ్వడం,శంఖు స్థాపనలు చేయడం జరిగిందని అన్నారు. వ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపీఓ లక్ష్మణ్,ఏపిఓ నర్సింహా, ప్రధానోపాధ్యాయులు కుమారి శివలీల, పంచా యతీ కార్యదర్శులు వాసుదేవ్ టి. ఏ., శ్రీ బాలస్వామి, కిరణ్ కుమార్,హరికృష్ణ,ఫీల్డ్ అసిస్టెంట్స్ మల్లయ్య శ్రీనివాసులు,ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**చేర్యాల మండలంలో మొదలైన పనుల జాతర**

**చేర్యాల (జనంసాక్షి) :** పనుల పండగ చేర్యాల మండలం లోని ఆకునూర్, పెద్దరాజుపేట, కడవేరుగు, పోతిరెడ్డి పల్లి, వేచరేణి గ్రామాలలో ఎంపీడీవో శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, మండలానికి కేటాయించిన 10 లక్షల రూపాయల షెడ్డు లకు, పలు గ్రామాలలో భూమి పూజ చేసి కొత్తగా షెడ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

**పనుల జాతరలో అభివృద్ధి పనులు ప్రారంభం**

**చిన్న శంకరంపేట ఆగస్టు 22 (జనం సాక్షి)**
పనుల జాతర కార్యక్రమంలో భాగంగా సంగయ్యపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మణెమ్మ పేరు మీద మూడు లక్షల రూపాయలతో నిర్మించుకున్న 1000 కెపాసిటీ గల పౌల్ట్రీ షెడ్‌ను మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య ప్రారంభించారు. ఎంపీడీవో దామోదర్, ఏపీవో, టిఏ, పిఎస్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

**పనుల జాతర-భూమి పూజలు**

**మల్దకల్ ఆగస్టు 22(జనంసాక్షి) :** మండల పరిధిలోని తాటికుంట,కుర్తి రావుల చెరువు,సద్దలోనిపల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల– జాతర 2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఏపీఓ సుజాత హాజరై గ్రామసభ నిర్వహిం చారు. అనంతరం ఏపీఓ సుజాత మాట్లాడారు. ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,ఎంపీఓ రాజశేఖర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివన్న,రేణుక,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పు గార్లపాడులో ఉపాధిహామీ పనుల జాతర**

**రాజోలి, ఆగస్టు 22 (జనంసాక్షి) :** తూర్పు గార్లపాడులో రైతువేదికలో గ్రామసభ నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఖలీమ్ మాట్లాడారు. ఫిల్డ్ అసిస్టెంట్ జమ్మన్న, ఏఈఓ ఇబ్రహీం, కాంగ్రెస్ కార్యకర్త గోపాల్ రెడ్డి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

**ఇంకుడు గుంతకు భూమి పూజ**

**కృష్ణ, ఆగస్టు 22 (జనం సాక్షి):** మరహరి దొడ్డి పంచాయతి సెక్రటరీ రాజు ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అంతకు ముందు గ్రామసభ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించి పలు పనులు చేపట్టాలని తీర్మానించారు. కాంగ్రెస్ నాయకులు రాకేష్, మారెప్ప, సిద్ధ రాములు, దేవప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

**చంద్రశేఖర్ నగర్‌లో పనుల జాతర ప్రారంభోత్సవం**

**- భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

**మానవపాడు, ఆగస్టు 22 (జనం సాక్షి) :** మండలంలోని పనుల జాతర ప్రారంభోత్సవంలో భాగంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం చంద్రశేఖర్ నగర్ గ్రామపంచాయతీ లో క్యాటిల్ షెడ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే విజయుడును డిపిఓ నాగేంద్రం, ఎంపీడీవో రాఘవ ఎమ్మెల్యేను శాలువతో సన్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శి మంజుల, సిడిపిఓ సుజాత, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చారకొండలో పనుల జాతరపై గ్రామసభలు**

**చారకొండ, ఆగస్టు 22 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి గుండె వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్ , చారకొండ ఎస్సై శంషుద్దీన్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






















## బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన

**మల్దకల్ ఆగస్టు 22(జనంసాక్షి) :** మండల పరిధిలోని ఎల్కూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారంమహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలిం చడం, పిల్లలను రక్షించడంపై అవగాహన నిర్వహించారు. బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు,బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు కావాలని అన్నారు. బాలలు ఎవరి సుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ అవుట్ రీచ్ వర్కర్ ప్రకాష్,హెడ్ మాస్టర్, హెల్త్ సూపర్వైజర్,పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశం జ్ఞాపకార్థం విద్యార్థులకు టిఫిన్ బాక్సుల పంపిణీ

**చిన్నశంకరంపేట ఆగస్టు 22 (జనం సాక్షి)**
దివంగత కొత్త వెంకటేశం రిటైర్డ్ టీచర్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి కొత్త రత్నమ్మ కుమారులు కొత్త వెంకట సత్యనారాయణ, కొత్త నరేష్ లు శుక్రవారం మండల పరిధి ప్రాథమిక పాఠశాల మల్లుపల్లిలో విద్యార్థిని విద్యార్థులకు టిఫిన్ బాక్సులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నాన్న అమ్మ జ్ఞాపకార్థం మునుముందు పాఠశాలకు కావలసిన బోధనోపకణాలను మౌలిక వసతులను తమ వంతు సహాయంగా కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని కొత్త నరేష్ కొత్త సత్యనారాయణ లు అన్నారు.



# అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల జనం సాక్షి :**
ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అభివృద్ధి కార్యక్రమాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాల రూపంలో శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే దాసర్లపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీకి పూజ చేయ డం కామసానిపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి కేంద్రానికి పూజ చేయడం లతీపూర్ గ్రామంలో నూతన అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. గువ్వలోని పల్లి గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంతా రెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ వెల్టూర్ రెన్నయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేడమొని భాస్కర్, మండల ఇన్చార్జి అంతటి శేఖర్ గౌడ్, మాజీ అధ్యక్షులులు మొగిలి మహేష్,ఎడ్ల నరేష్ యాదవ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యువజన కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొనడం తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల మత్తడి స్థలం కేసులో లోకాయుక్తకు హాజరైన సిపిఐ (ఎం) నాయకులు

**చేర్యాల ఆగష్టు 22 (జనంసాక్షి) :** చేర్యాల పెద్ద చెరువు బఫర్ జోన్ మత్తడి స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కాజేయాలని చూసిన జనగామ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కూతురు పిట్లూరి తుల్జా భవాని రెడ్డి, కొండగట్ల మారుతి ప్రసాద్, అన్నం జితేందర్ రెడ్డిలు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న 2332 చ. గజాల స్థలాన్ని గతంలో పశువుల అంగడిగా ఉన్న స్థలాన్ని వెంటనే వారి రిజిస్ట్రేషన్ రద్దు పరుచుకొని చేర్యాల మున్సిపాలిటీ పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని, పెద్ద చెరువు సుందరీ కరణ కోసం రెండు కోట్ల 96 లక్షల రూపాయలు పనులు చేయకుండా దారి మళ్లించిన ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకొని పెద్ద చెరువు సుందరీకరణ పనులను చేయించాలని సిపిఎం ప్రధాన డిమాండ్ తో 2020లో తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త ధర్మ పీఠము హైదరాబాదును ఆశ్రయించడం జరిగింది. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం రోజున సిపిఎం నాయకులు జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు బోయిని మల్లేశం లోకాయుక్త ధర్మపీఠం కోర్టులో హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న పిట్లూరి తుల్జా భవాని రెడ్డి



చేర్యాల మత్తడి స్థలం వద్దకు వచ్చి ఈ భూమిని నేను అవగాహన లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్నానని దీనిని వదులు కుంటున్నానని, ఈ భూమిలో మళ్లీ అంగడిని తన చేతుల మీదుగా ప్రారంభిస్తా అని మాట ఇచ్చి తప్పారని, తన పేరున రిజిస్ట్రేషన్ అయిన భూమిని చేర్యాల మున్సిపాలిటీకి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి తన చిత్తశు ద్ధిని తన నిజాయితీని చాటుకోవాలని అన్నారు. చేర్యాల ప్రాంత ప్రజలు పార్టీలకతీతంగా ఈ మత్తడి స్థలాన్ని కాపాడే దుకు రాబోయే రోజుల్లో సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దతు తెలుపుతూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## సమస్యలపై పిలిపిస్తే అరెస్టులా ? : బిజెపి



**ఉప్పునుంతల, ఆగస్టు 22 (జనం సాక్షి) :**
సేవ్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్కు వెళు తున్నారని తెలుసుకొని ముందస్తు అరెస్టు చేయడం బాధాకరమని బిజెపి నాయకులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్షాకాలంలో చిన్న గ్రామాల నుండి పెద్ద పట్టణాల వరకు డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు లాగా నీరు నిండి రోడ్డుపై పొంగి పొర్లుతున్నాయి రోడ్లు తెలంగాణ వ్యాప్తంగా గుంతల మయంగా మారి వాహనదారులకు పాదాచారులకు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లను వెంటనే పూర్తిచేయాలన్నారు.

## చదరంగం ఆటతో విద్యార్థుల్లో మేధో వికాసం

**ఉప్పునుంతల జనం సాక్షి :**
బాలురు ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో పాలమూరు ఎఆర్ఐ ఫోరం వారు అందించిన చదరంగం బోర్డులతో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీతలు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు మాట్లాడారు. ఈ చదరంగం బోర్డులు అందజేసిన పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం వ్యవస్థాపకులు రవి ప్రకాష్ రెడ్డి ప్రతినిధులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## తండాలలో తీజ్ వేడుకలు ప్రారంభం

**నాగల్గిద్ద ఆగస్టు 22 (జనం సాక్షి)**
నారాయణఖేడ్ చప్తా కే అకలైతండాలో తీజ్ ఉత్సవాలు 28 వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ వేడుకలు తండా నాయక్,కారోబారీ తండా పెద్దల సమక్షంలో ఘనంగా జరగనున్నాయి. మొత్తం తొమ్మిది రోజులు తండా మహిళలు ఆటపాటలతో సందడి చేస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**- స్థానిక ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇవ్వాలి : ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**- అంగన్వాడి శంకుస్థాపనలకు సంబంధిత అధికారులు గైర్హాజరు**

**రేవల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం గోదాము, అంగన్వాడి కేంద్రము, తల్పునూరు తండాలో అంగన్వాడీ కేంద్రము నిర్మాణానికై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గల ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రజలు ముఖ్యంగా విద్యుత్ సరఫరా లో విద్యుత్ సరఫరా లో అనేక అవంతరాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు.

**అంగన్వాడి ప్రారంభోత్సవాలకు సంబంధిత అధికారులు గైర్హాజరు**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరల కార్యక్రమంలో భాగంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామం అదేవిధంగా తల్పునూరు తండాలో అంగన్వాడి భవనాలను శంకుస్థాపన చేయగా, ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు జిల్లాస్థాయి, మండల



స్థాయి అధికారులు హాజరు కాకపోవడం సర్వత్ర చర్చ నెలకొంది. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో నరసింహారెడ్డి, సింగల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్, సింగల్ విండో వైస్ చైర్మన్ ఉత్తమ్ రెడ్డి, ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇన్చార్జి సత్యశీల రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాడల పర్వతాలు, మాజీ వైస్ ఎంపీపీ ఎక్కె వెంకటేష్, తల్పునూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జి. నరసింహ యాదయ్య, బాలరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం అవసరం

వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త పల్లవి





**నంగునూరు, ఆగస్టు 22 (జనం సాక్షి)**
వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యమని తోర్నాల వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త పల్లవి అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని ముంద్రాయి గ్రామంలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (ద్రాక్షాయని, అర్చన,గాయత్రి, హుమా నజమ్, కాశిఫ సుమయ్య,అలేఖ్య రెడ్డి) బీఎస్సీ అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం బీజేఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొని గ్రామీణ వ్యవసాయ విధానాలు, స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ సదస్సు (పీఆర్ఎ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేశారు. రైతుల నుంచి సమాచారం సేకరించి సామాజిక వనరుల చిత్రం, వ్యవసాయ కాలచక్రం, పంటల సాగు, సీజనల్ కేలండర్ల ద్వారా గ్రామ వ్యవసాయ పరిస్థితులపై విశ్లేషణ చేశారు. వ్యవసాయ సంబంధిత గ్రామ చిత్రపటం వేసి వివరిస్తున్న విద్యార్థినులు సమస్యలు, పరిష్కార మార్గాలు అనే అంశాలపై రైతులతో చర్చించారు. కార్యక్రమంలో తోర్నాల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా. పల్లవి, బీజేఆర్ వ్యవ సాయ కళాశాల సహాయ ప్రొఫెసర్ మాధవి, రైతులు, విద్యార్థినులు పాల్గొన్నారు. గ్రామ వనరులను గ్రామ పటం ద్వారా ప్రదర్శించి, రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చు అని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పెంచాలి

## 24న జోగిపేటకు మందకృష్ణ రాక



**సంగారెడ్డి, ఆగస్టు 22 (జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైస గల్ల ముచ్చంద్ర మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో చెప్పిన విధంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు వెంటనే పెన్షన్ పెంచాలని కోరారు. వృద్ధులు, వితంతువులకు రూ. 4000 వేలు వికలాంగులకు రూ.6000, ఒంటరి మహిళలకు రూ. 4000 , కండరాల నరాల క్షీణత తో బాధ పడుతున్న వారికి రూ.15000 వేల పెన్షన్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రభుత్వం తో పెన్షన్ల దారుల తరపున తాడో పేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 24 న జోగిపేటలో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న సభకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో చెప్పిన విధంగా పెన్షన్లు పెంచాలనే డిమాండ్ తో వచ్చే నెల 09 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సన్నాహకంగా సభ ఆందోల్ నియోజకవర్గంలో ఈ నెల 24 న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు ఆందోల్ నియోజకవర్గంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగం నవీన్ మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ, చౌటకుర్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్ మాదిగ ,నల్లోల ప్రవీణ్ కుమార్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు వికలాంగులు వృద్ధులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆర్థికసాయం



**చారకొండ, ఆగస్టు 22(జనంసాక్షి)**
మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన ఎర్ర లింగమ్మ, మాదుగుల ముత్తయ్య, ఎలిమినేటి పద్మ, ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మరణించడం జరిగింది.

విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి వారి నివాసానికి వెళ్లి, ఒక్కో కుటుంబానికి 4000 చొప్పున 12000 రూపాయలు వికలాంగుడు బొల్లె కృష్ణయ్యకు 2000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్థానిక నాయకులు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, అప్పల శేఖర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కోళ్ల శ్రీను, ఉపాధ్యక్షుడు గడ్డమీద రామస్వామి, చిలికేశ్వరం శ్రీను, ఎర్ర పెద్ద గల్వయ్య, కొర్ర వెంకటయ్య, రామకృష్ణ, ఎర్ర చిన్న గేల్వయ్య, మాదుగుల రవికుమార్, మాదుగుల మహేష్, ముదిగొండ గెల్వయ్య, మండలనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

**తూప్రాన్ ఆగస్టు 22 (జనం సాక్షి):** పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తూప్రాన్ ఎస్ఐ శివానందం పోలీస్ స్టేషన్ సిబ్బంది తూప్రాన్ పెద్దచెరువు వద్ద నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొన్నారు. పెద్దచెరువు కట్టపై మొక్కలు నాటడం ద్వారా హరితాన్ని, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించారు. ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

# సమయానికి తగు ఎరువుల సరఫరా : ఏవో



**పాపన్నపేట,ఆగస్టు 21 (జనంసాక్షి):**
అన్నదాతలు భయం చెందవద్దని పాపన్నపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నాగమాధురి సూచించారు. సమయానికి తగు ఎరువుల సరఫరా ఉంటుందని స్పష్టం చేశారు. ఆందోళన పడకుండా అవసరం మేరకు దశల వారీగా తీసుకోవాలన్నారు. శుక్రవారం చీకోడ్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం కేంద్రం లోని యూరియా నిల్వలను,పంపిణీ ప్రక్రియ ను తహసీల్దార్ సతీష్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. నానో యూరియా వాడకం గూర్చి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఏవో వివరించారు. ఈసందర్భంగా ఏఈవో లు నాగరాజు,అభిలాష్,జనార్దన్,రజిత ఉన్నారు.

# కుక్కలకు తప్పనిసరిగా రేబిస్ నివారణ టీకాలు వేయించాలి

- పశు వైద్య అధికారి డా. పుష్పలత

**మానవపాడు, ఆగస్టు 22 (జనం సాక్షి)**
పశువైద్య, పశుసంవర్ధక శాఖ, పంచాయతీరాజ్ శాఖలో,సంయుక్తంగా వీధి కుక్కలతో రేబిస్ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా శుక్రవారం ప్రాథమిక పశు వైద్య కేంద్రం మానవపాడు లో ఉచితంగా 28 వీధి కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని పశు వైద్య అధికారి డా. పుష్పలత, పంచాయతీ సెక్రటరీ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పుష్పలత, డాక్టర్ హరిప్రియ, మాన పాడు గ్రామ పంచాయతీ సెక్రటరీ శివశంకర్, పశు వైద్య సహాయకులు అమరవాయి బిసన్న, ఆఫీస్ సబార్డినేటు మంగమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## 23న ఇందిరా పార్క్ మహా ధర్నా

**- విజయవంతం చేయండి : సిపిఎస్ సహా అధ్యక్షుడు కర్రోళ్ల దేవయ్య**



**చిన్నశంకరంపేట ఆగస్టు 22(జనం సాక్షి)** ఈనెల 23న హైదరాబాదులోని సెప్టెంబర్ 1న హిందూపురం వద్ద మహాధర్నా తలపెట్టినట్లు సిపిఎస్ సహా అధ్యక్షుడు కర్రల దేవయ్య గురువారం చిన్న శంకరంపేటకు వచ్చిన సందర్భంలో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పాటిస్తున్నట్లు ఇప్పటికే మహా దాన పోస్టు లను విడుదల చేసినట్లు తెలిపారు. సిపిఎస్ భూతాన్ని తరిమి కొట్టాలంటే ప్రతి ఉపాధ్యాయుడు మహా ధర్నాకు భారీ సంఖ్యలో హాజరై మన ఐక్యతా భావం చూపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి ఉపాధ్యా యులు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## మహిళా సంఘాలకు ఇందిరమ్మ ఇండ్ల రుణాలపై సమీక్ష

**- ఏపిఎం కొమ్మూరి శ్రీనివాస్**



**సంగారెడ్డి, ఆగస్టు 22 (జనం సాక్షి)** మహిళా సంఘాలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రుణాలపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సదాశివపేట ఏపీఎం డాక్టర్ కొమ్మూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని కోనాపూర్, నంది కంది, నిజాంపూర్ క్లస్టర్ సభ్యులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి రుణాల విషయంలో చర్చించడం జరిగిందన్నారు. హౌసింగ్ ఏఈ ద్వారా పంచాయతీల వారీగా లిస్టు సేకరించడం జరుగుతుందని తెలిపారు. 336 మందికి రుణ సౌకర్యం కల్పించాలని టార్గెట్ ఉందని ఇప్పటివరకు 96 మందికి రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ రేష్మ, ఐకెపి సీసీలు శేఖర్, సుమిత్ర మైపాల్, వివో ఏలు పాల్గొన్నారు.

## అవినీతి అధికారి హౌసింగ్ ఏఈ వెంకటయ్య సస్పెండ్

**సిద్దిపేట బ్యూరో ఆగస్టు 22 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న మేస్త్రి నుండి డబ్బులు డిమాండ్ చేసిన అవినీతి అధికారి సిద్దిపేట రూరల్ మండల హౌసింగ్ ఏఈ కే. వెంకయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం హౌసింగ్ ఏఈ కే.వెంకయ్య సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న మేస్త్రీ చింతల వెంకటయ్యను ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడానికి డబ్బులు డిమాండ్ చేశారు. 'ఇందిరమ్మ ఇండ్లలో అధికారుల చేతివాటం విషయం జిల్లా కలెక్టర్ కే.హేమావతి దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన కలెక్టర్ సిద్దిపేట జిల్లా పరిషత్ సీఈఓ రమేష్ ను ఎంక్వయిరీ అధికారిగా నియమించగా 20 ఆగస్టు 2025 తేదీనాడు వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో మండల పంచాయతీ అధికారి, పంచాయతీ సెక్రెటరీ ల సమక్షంలోఎంక్వయిరీ చేశారు. జెడ్పి సీఈఓ రమేష్ విచారణ చేసి హౌసింగ్ ఏఈ కె.వెంకయ్య ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న మేస్త్రీని డబ్బులు డిమాండ్ చేసింది వాస్తవమని 50వేల రూపాయలు డిమాండ్ చేయగా 5000 రూపాయలను మేస్త్రీ చింతల వెంకటయ్య హౌసింగ్ ఏఈ కే.వెంకయ్యకు ఇచ్చినట్టు జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. ఆ నివేదిక ఆధారంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి సిద్దిపేట రూరల్ హౌసింగ్ ఏఈ కే.వెంకయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

# ప్రశాంతంగా భక్తి శ్రద్ధతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి




**- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

**తూప్రాన్ ఆగస్టు 22 (జనం సాక్షి):** ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం సొల్లు ఆయన మాట్లాడారు. స్నేహ విగ్రహాలను ప్రచురించేవారు తప్పనిసరిగా వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలకు వారి బాధ్యులని తెలిపారు. సీఐ రంగకృష్ణ మాట్లాడుతూ విగ్రహారవత డీజిల్ నిషేధమని పెట్టినట్లయితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఎస్ఐ శివనంద్, మనోహరాబాద్, వెల్దుర్తి, శివాంపేట్ ఎస్ఐలు, మున్సిపల్ కమిషనర్ గణేశ్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎఇ, వెంకటేశ్వర్లు నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడిన తూప్రాన్ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు జనకిరాం గౌడ్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా తూప్రాన్‌లో వినాయక ఉత్సవాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరుగుతున్నాయని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పిట్ల పొచయ్య, బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్, రాజు ముస్లిం మత పెద్దలు వినాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలి : ఎస్సై నర్సింలు



**చిలప్ చేడ్,22ఆగస్టు జనంసాక్షి :** మండల తహసీల్దార్ సహదేవ్‌తో కలిసి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నర్సింలు గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంగా శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కుల పెద్దలు, రాజకీయ పక్షాల ప్రతినిధులు, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు. ముందస్తు జాగ్రత్తలపై ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగింది. పండుగ సమయంలో శాంతి భద్రతలు పాటించడంలో అందరూ పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు.



### ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**- శాంతి కమిటీ సమావేశంలో ఎస్సై నారాయణ**

**చిన్నశంకరంపేట ఆగస్టు 22(జనం సాక్షి)** మండలంలో గణేష్ ఉత్సవాలు మిలాన్ నబి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై నారాయణ సూచించారు. వేడుకల్లో అన్ని వర్గాలు మతాల ప్రజలు పరస్పద సహకారం సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు నవరాత్రి వేడుకలకు పోలీస్ శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరి పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు.

### వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి



**- ఎస్సై రంజిత్ రెడ్డి**

**కౌడిపల్లి ఆగస్టు 22,(జనంసాక్షి) :** మండల కేంద్రమైన కౌడిపల్లిలో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల యూత్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మండపాలను ఏర్పాటు చేసే ముందు తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చారకొండలో ఘనంగా పోచమ్మ బోనాలు



**చారకొండ, ఆగష్టు 22( చారకొండ)**

చారకొండ మండలంలోని గ్రామ దేవత పోచమ్మ, ఈదమ్మ, బోనాలను ఘనంగా నిర్వహించారు.గ్రామంలో మహిళలందరూ ఉపవాసం ఉండి అమ్మవారిని దర్శించు కుని మొక్కులు తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా సాయంత్రం మహిళలు, ఆడప డుచులు గ్రామ వీధుల్లో బోనాలు ఎత్తు కొని ఊరే గింపుగా బయలుదేరి డప్పు చప్పులతో, యువకుల కేరింతతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి దీప, దూప నైవేద్యాలు సమర్పించి, కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మ వారికి మొక్కులు సమర్పించుకున్నారు.

## బోనం ఎత్తిన బోయిన్ పల్లి

**మిడ్జిల్ ఆగస్టు 22(జనం సాక్షి)** మిడ్జిల్ మండలంలోని బోయిన్ పల్లి గ్రామంలో మూడు రోజులపాటు జరిగే బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే బోనాల పండుగను చివరి రోజు శుక్రవారం నాడు ఎల్లమ్మ తల్లికి బోనాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, రవీందర్ గౌడ్, రామకృష్ణారెడ్డి, భద్రయ్య, విజయ్ , బంగారు యువకులు అరుణ్, రామస్వామి, నరసింహ, బాలస్వామి, ఆంజనేయులు, బంగారు, పరమేష్ ,రాజు నాయక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల నూతన ఎంపీడీవోగా చిలుముల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

**చేర్యాల ఆగష్టు 22 (జనంసాక్షి) :** చేర్యాల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన చిలుముల శ్రీనివాస్... రాయపోల్ మండల ఎంపిఓగా విధులు నిర్వహించి చేర్యాల ఎంపీడీవోగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు ఇంచార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన జాఫర్ అలీ గత కొద్దిరోజుల క్రితం విధులకు సరిగా హాజరు కావడం లేదని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. చేర్యాల నూతన ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్









**కల్వేర్ ఆగస్టు 22 (జనం సాక్షి)**
కల్వేర్ మండలం నుంచి ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు యన్నం అనిల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొమ్మల అరవింద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. మండల ప్రధాన కార్యదర్శులు పండరి, సీనియర్ నాయకులు చంద్రయ్య, సాయిలు, జనార్ధన్ పాల్గొన్నారు.

**కౌడిపల్లి ఆగస్టు 22, (జనంసాక్షి) :** సేవ్ హైదరాబాద్ – చలో సెక్రటరేట్ కార్యక్రమంలో భాగం గా సచివాలయం ముట్టడికి వెళ్తున్నారనే సమా చారంతో బిజెపి నాయకులను కౌడిపల్లి పోలీసు లు ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భం గా వెల్మ కన్న మాజీ సర్పంచ్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఖాజిపేట రాజేందర్ మాట్లాడుతూ స్కావెంజర్, రోడ్ డ్యామేజ్, గార్బేజ్ డిస్పోజల్ విషయంలో తెలంగాణా ప్రభుత్వం పూర్తిగా విఫలమైన కారణంగా సేవ్ హైదరాబాద్ – చలో సెక్రటరేట్ కార్యక్రమానికి వెళ్తున్నారని ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు రాజేందర్ అన్నారు. ఇప్పటికైనా నిద్రమత్తులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్కావెంజర్, రోడ్ డ్యామేజ్, గార్బేజ్ డిస్పోజల్ విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అరెస్ట్ అయిన వారిలో వెల్మకన్న మాజీ సర్పంచ్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఖాజిపేట రాజేందర్, బిజెపి మండల అధ్యక్షుడు ఖాజిపేట రాకేష్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల కార్యదర్శి కృష్ణ పటేల్‌లు ఉన్నారు.

**చిన్నశంకరంపేట ఆగస్టు 22 (జనం సాక్షి)**
అఖిలపక్ష సంఘాలు మార్వాడీ గో బ్యాక్ అనే నినాదంతో తెలంగాణ బంద్‌కు పిలుపునివ్వడం తో చిన్న శంకరంపేట పోలీసులు బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.
బిజెపి నాయకులు మాట్లాడుతూ మార్వాడీలకు బిజెపి పార్టీ మద్దతుగా ఉంటుందని, భారతదేశంలో హిందువులంతా కలిసి మెలసి ఉండాలన్నారు. బిజెపి నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆరెస్ట్ అయినవాళ్లలో దశరథం, రవి, మధులు ఉన్నారు.






**మార్వాడి గో బ్యాక్ నిరసనలు**

**మిడ్జిల్ ఆగస్టు 22(జనం సాక్షి)**
మార్వాడి గో బ్యాక్ అంటూ మండల కేంద్రంలోని వ్యాపారస్తులు నిరసనలు తెలుపుతూ స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం మండల అధ్యక్షుడు గంజి కృష్ణ, వ్యాపారస్తులు రాజేశ్వర్, జాంగిర్ ,శేఖర్, శ్రీనివాసులు, వెంకటేష్, బాల నారాయణ, జహీర్, శంకర్,ఆంజనేయులు, శ్రీను సెట్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ ఆగస్టు 22 (జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు సచివాలయ ముట్టడికి వెళుతున్న వెల్దండ మండల బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అరెస్టు అయిన వారిలో వెల్దండ మండల అధ్యక్షులు యాదగిరి, జర్నల్స్ సెక్రెటరీ మట్ట విష్ణు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కంఠం శివ ప్రసాద్, వెల్దండ మండల సీనియర్ నాయకులు దుర్గ యాదయ్య సుధా కుమార్ అనిల్ కుమార్ సంపంగి తదితరులు పాల్గొన్నారు.



## టిఎల్‌ఎం బోధనోపకరణలు మేళా

**వీపనగండ్ల,ఆగస్టు 22 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల యొక్క మండల స్థాయి టిఎల్‌ఎం బోధనోపకరణలు మేళా నిర్వహించారు. వివిధ పరికరాలతో మండల పరిధిలోని 17 పాఠశాలల యొక్క ఉపాధ్యాయులు తయారుచేసి బోధనోపకరణములను ప్రదర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో జి.శ్రీనివాసులు, ఎంఈఓ కె.నరసింహ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎంపీడీవో మాట్లాడారు. విద్యార్థులకు సులభరీతిగా అర్థమయ్యే విధంగా బోధనోపకరణములు తయారు చేసి బోధించాలని సూచించారు. అదేవిధంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల స్థాయిలో ఈ విధంగా టిఎల్‌ఎం మేళ నిర్వహించడం వల్ల ఉపాధ్యాయులు బోధనోపకరణములు తయారు చేయడంలో మెలకువలు నేర్చుకొనే మరింత చక్కగా బోధనోపకరణములు తయారు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంక్లిష్ట ప్రధాన ఉపాధ్యాయులు భాను ప్రకాష్, శ్రీనివాసులు,సిఆర్పి వెంకటేష్,మురళి,నాగరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోండి

**- పంచాయతీ కార్యదర్శి కే నాగేందర్**



**మహమ్మదాబాద్ ఆగస్టు 22 (జనం సాక్షి) :**
స్వచ్ఛభారత్‌లో భాగంగాప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని కంచన్పల్లి పంచాయతీ కార్యదర్శి కే నాగేందర్ అన్నారు. మండల పరిధిలో కంచన్పల్లి గ్రామంలో నూతనంగా ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి ఇండ్ల దగ్గర ఇంకుడు గుంత మార్క్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు.తడి చెత్త పొడి చెత్త వేరు వేరు డబ్బాలలో వేసి చెత్త వాహనం గ్రామాల్లోని ప్రతి ఇంటికి వచ్చినప్పుడు అందులో వేయాలని అన్నారు.11 ఇండ్ల దగ్గర ఇంకుడు గుంత మార్కు వేశామని అన్నారు. అలాగే హరితహారం లో భాగంగా ప్రతి ఇంటికి పాఠశాలలకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్ రాములు.గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

**భూత్పూర్, ఆగస్టు 22(జనంసాక్షి):** వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ప్రభుత్వ నిబందనలు తప్పకుండా పాటిం చాలని లేకుంటే చర్యలు తప్పవని ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వినాయక విగ్రహాల నిర్వాహకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి మత ఘర్షణలకు పాల్పడకూడదన్నారు. అలాగే సూచించిన చోటే నిమజ్జనం చేయాలన్నారు.



## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి



**చారకొండ, ఆగస్టు 22 (జనంసాక్షి)**
మండలం లోని జూపల్లి గ్రామంలో శుక్రవారం గూడూరు కిరణ్ వ్యవసాయ పొలంలో పాడి ఆవు మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫారం తగిలి మృతి చెందడం జరిగింది. సుమారు ఆవు విలువ రూ. 1.30 వేలు ఉంటుందని రైతు కిరణ్ తెలిపాడు. ఆవు మృతి చెందడంతో తమ కుటుంబం రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కిరణ్ కోరారు. ఆవు మృతి చెందిన సమాచారం తెలుసుకోవడంతో విద్యుత్ అధికారులు వైద్య అధికారులు అక్కడి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

# గణేష్ చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి




**– ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 22:(జనం సాక్షి):**
గణేష్ చవితి ఉత్సవాలను శాంతియుతంగా వైభవంగా నిర్వహించుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ నగరం లోని గణేష్ భవన్‌లో గణేష్ ఉత్సవ సమితి గణేష్ మండపాల నిర్వాహకులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు ఆయన గణేష్ భవన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో ధార్మిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంటిల్లిపాదిని ఈ వినాయక చవితి నవరాత్రుల్లో భాగం చేయాలని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధయక్షులు చంద్రకుమార్ గుండా మనోహర్, వినాయక ఉత్సవాల అధ్యక్షులు కార్యదర్శులు మద్ది యాదిరెడ్డి,బాలయ్య, లక్ష్మణ్, విఘ్నేష్, చంద్రయ్య, అంజయ్య , సత్యం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెట్టు కాడి ప్రభాకర్, బండేకర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల చేదనకై సైబర్ వారియర్స్‌కు శిక్షణ

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 22 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లలో ఉన్న సైబర్ వారియర్స్‌కు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఫ్రాడ్ ద్వారా మోసపోయి,ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితులకు భరోసా కల్పిస్తూ, బాధితుని పక్షంలో ఫిర్యాదు చేసి, నేరగాళ్ల అకౌంట్స్ ఫ్రీజ్ చేయించడం, ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, కోర్ట్ కు పంపి, రిఫండ్ ఆర్డర్ పొంది, బాధితుల అకౌంట్స్ కు అమౌంట్ రిఫండ్ చేయించడం వంటి అనేక అంశాలపై సైబర్ వారియర్స్‌కు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో యస్ఐ సుకుర్,వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఈ సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి



**రాజోలి, ఆగస్టు 22 (జనంసాక్షి) :** మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతూ రాజోలి మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో ఏఈఓ బింధుకు కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయ్ కుమార్ శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరి, మొక్కజొన్న అత్యధికంగా ఈసారి సాగు అవుతున్నందున పంటలకు యూరియా వేసే సమయం దాటిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెంజమిన్, భాస్కర్, చిన్న బడేసాబ్, ఆనందం, కాజన్న, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రహదారి ని బాగుచేసిన ఎస్సై

**రాజాపూర్, ఆగస్టు 22(జనంసాక్షి) :**



ముదిరెడ్డి పల్లి నుండి పోలేపల్లి పారిశ్రామిక వాడకు వెళ్ళే సర్వీస్ రోడ్డు చాలా రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నందువల్ల గుంతలను పూడ్చే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఎవరైనా కంపెనీకి వెళ్లేవారు హైవే ఆపోజిట్లో వెళ్లకుండా సర్వీస్ రోడ్డు ఉపయోగించుకొని సురక్షితంగా వెళ్లాలని రాజాపూర్ ఎస్సై శివానందం కార్మికులను కోరారు.

## గృహం లక్షలాదిమంది కుటుంబాల కల

**- పుల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేక్కేసుల శ్రీకాంత్**

**మానవపాడు, ఆగస్టు 22 (జనం సాక్షి)**



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షలాదిమంది కుటుంబాల కల నెరవేరుతుందని పుల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేక్కేసుల శ్రీకాంత్ శుక్రవారం అన్నారు. ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇళ్లను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారంతో, శుక్రవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా బేక్కేసుల శ్రీకాంత్ మాట్లాడుతూ.. త్వరలో 20 లక్షల ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి పేద కుటుంబం గృహారహితంగా ఉండకూడదన్న లక్ష్యంతో ఈ పథకాన్ని అత్యంత వేగంగా అమలు చేయనట్లు గామా ఇన్చార్జి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, ఎం రామాంజనేయులు, ఎం మహేష్, బోయ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు, పుల్లూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీవనోపాదులు మెరుగుపర్చేందు 'పనుల జాతర'



**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 22 (జనం సాక్షి):**
పల్లెల ప్రగతికి, ప్రజల జీవనోపాదులు మెరుగు పర్చేందుకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పల్లెల్లో రెండో విడత 'పనుల జాతర' కార్య క్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండా లో లిపనుల జాతర 2025లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వివిధ పనులకు జిల్లా కలెక్టర్ భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను, గత సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనులను ఏకకాలంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం లిపనుల జాతర-2025లి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోచమ్మ గడ్డ తండాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కమ్యూనిటీ సోక్ పిట్‌కు, పాప్యా నాయక్ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతకు జిల్లా కలెక్టర్ భూమి చేసి పనులు ప్రారంభించారు. ఉద్యాన మొక్కల ప్లాంటేషన్ లో భాగంగా పొలం గట్టు మీద కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం పారిశుద్ధ్య కార్మి కులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ కార్యాలయం ప్రత్యేక అధికారి శోభా రాణి, ఎపిఒ విజయ భాస్కర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో పాలు అభివృద్ధి కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

**ఖిల్లా ఘనపురం,22, ఆగస్టు (జనం సాక్షి):** మండల పరిధిలోని పాలు అభివృద్ధి పనుల కార్యక్రమాల లో శుక్రవారం స్థానిక శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి శ్రీకారం చుట్టారు. సాల్కెలాపురం లో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం ను స్థానిక మండల నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. అనంతరం అప్పారెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు . పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యను తెలుసుకొని త్వరలోనే ఉపాధ్యాయుని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం



ఘనపురం రూ.2.88 కోట్లతో నిర్మించిన వీరన్న గట్టు బిడ్జిని ప్రారంభించారు. అనంతరం రూ.45 లక్షలతో నిర్మించనున్న మత్సా కారుల సమూహిక భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండ్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, వెంకట్రావు, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, రవి నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఆగారం ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒకే రోజు రూ.23 కోట్ల 22 లక్షల" పనులకు శ్రీకారం

**శంకుస్థాపనలు చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 22 జనంసాక్షి**
పనుల జాతర కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ఒకేరోజు రూ.23 కోట్ల 22 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు 18 నెలల్లో మొత్తం రూ: 1759 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని ఇందులో భాగంగానే శుక్రవారం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో పలు అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ నూతన భవనాల ప్రారంభంలో, రహదారుల ఇబ్బందులు తొలగించేందుకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల, హెల్త్ సెంటర్లు, పాఠశాల భవనాలను ప్రారంభాలు చేపట్టినట్టు పేర్కొన్నారు.గత పదేళ్ల బిఆరెస్ పాలనలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కేవలం, పేపర్లకు పరిమితమై భూతద్దంలోనే కనిపించిందన్నారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుందన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గ్రామాలలోని ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టడంతో గ్రామాలలో నేడు పండగ వాతావరణం నెలకొందని తెలిపారు.రానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, క్రీడలపరంగా వైద్యం పరంగా, మహిళలకు స్వయం ఉపాధిపరంగా, ప్రతి రంగంలోనూ అభివృద్ధి చేస్తానన్నారు.ఈ సందర్భంగా , ఖిల్లా గణపురం మండలం, వనపర్తి మండలం, వనపర్తి పట్టణం, గోపాల్పేట మండలం, రేవల్లి మండలం, గేదెల మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనను ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో అభివృద్ధి పనుల జాతర

**- పనుల జాతరలో భాగంగా గాధిర్యాల్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం**
**- మహిళా సంఘాల సభ్యులకు ఆరుకోట్ల 79 లక్షల 50వేల చెక్కు పంపిణీ చేసిన పరిగిఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**మహమ్మదాబాద్ ఆగస్టు 22 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మహమ్మదాబాద్ మండల పరిధిలోని షేక్ పల్లి గ్రామంలో 20లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే మండల మహిళా సంఘాల సభ్యులకు ఏపీఎం సునీతకు రూ.6 కోట్ల79లక్షల50 వేల విలువైన చెక్కు పంపిణీ చేశారు. మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో ముందలి తండాలో నూతనంగా నిర్మించిన పశువుల షెడ్డును ప్రారంభించారు. గాదిర్యాల్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామాలలో నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు కెఏం.నారాయణ, ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతిరంగ్య, వైస్ ఎంపీపీ రాధా రెడ్డి, మోతిమ్,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి హాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గంలో మొక్కలు నాటిన ఎస్సై శంకర్



**అల్లాదుర్గం ఆగస్ట్ 22 (జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని అల్లాదుర్గం ఎస్సై శంకర్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై మొక్కలు నాటి నీరు పోశారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడం వలన పచ్చదనం పెరగడంతో పాటు మొక్కలు మానవాళికి ప్రాణ వాయువుతో పాటు ఆరోగ్యం అందజేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యత : ఎస్ఐ



**పాపన్నపేట,ఆగస్టు 22 (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యత అని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఠాణా లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని,వాటిని సంరక్షించడం ద్వారా జన జీవన మనుగడ కు మేలు జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఏఎస్ఐ దేవీదాస్,కానిస్టేబుళ్లు శివకుమార్,వసంత్, నానుసింగ్,నర్సింలు,నాగలక్ష్మీ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని సొంతింటి కల నెరవేర్చుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**




**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 22(జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకునేలా ఎంపీడీవోలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనుకున్న స్థాయిలో నిర్మాణ పనులు వేగవంతంగా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిజ మండలంలో పరిస్థితి చెప్పుకోదగ్గ పురోగతి లేనందున నిర్లక్ష్యం వహించిన ఎంపీడీవోను వెంటనే బదిలీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, డిపిఓ నాగేంద్రం, గృహ నిర్మాణ శాఖ డిఈ, ఏఈలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**- జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 22 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా గద్వాల మండలం, జిల్లెడ బండ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కలిసి వర్షాకాలంలో మంచి సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీ రాజ్ డిఈ కబీర్ దాస్,ఏఈ బషీర్, గ్రామ కార్యదర్శి కవిత, మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఐజ శ్రీ కృష్ణవేణి ప్రైవేట్ హైస్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలి

**- బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య**

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 22 (జనం సాక్షి)** జోగులంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ప్రైవేట్ హైస్కూల్ యజమాని మధు సూదన్ రెడ్డి ఫీజుల పేరుతో విద్యార్థులను తీవ్రంగా మనస్థాపానికి గురి చేస్తూ ఐదవ తరగతి చదువు తున్న చరణ్ తేజ అనే విద్యార్థిని వీపు పైన వాతలు పడేవిధంగా తల పైన గుడపలు కట్టే విధంగా తీవ్రంగా కొట్టి చిత్ర హింసలు పెట్టిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, అతని స్కూల్ గుర్తింపు కాపీ చేయాలని, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు అన్నారు. తక్షణమే ప్రవేట్ స్కూల్లో నడుస్తున్నటువంటి కోచింగ్ సెంటర్లను నిషేధించి ఆ స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ప్రైవేటు స్కూళ్లపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మాధవ్, మహేష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

# గద్వాల పట్టణం నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.వి జానకి రామ్ సాగర్



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 22 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్య తలు చేపట్టిన జానకి రామ్ సాగర్ శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# పండుగ వేళ జాగ్రత్తలు పాటించాలి : డీఎస్పీ



**పాపన్నపేట,ఆగస్టు 22 (జనంసాక్షి) :** కుల మతాలకు అతీతంగా సోదరా భావంతో ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి,మిలాద్ ఉన్ నబి పండుగలను నిర్వహించుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం పాపన్నపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో శాంతి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నిమజ్జన వివరాలు అధికారులకు తెలియజేయాలని,చెరువుల వద్ద తగు జాగ్రత్తలు, పోలీస్ శాఖ సూచనలు పరిగణ లోకి తీసుకోవాలని గుర్తుచేశారు. ఈసందర్భంగా మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఆయా గ్రామాల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# పనుల జాతరలో పనులకు భూమి పూజ

**అల్లా దుర్గం ఆగస్ట్ 22 (జనంసాక్షి )** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేశారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వీరభద్ర దేవాలయానికి సంబంధించిన సౌచాలయానికి ఆమె భూమి పూజ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ,ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో సుధాకర్, ఏఈ రమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజుగౌడ్ ,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బేతయ్య,సురేష్ గౌడ్,సుధాకర్, కొంక శ్రీశైలం, ఫీల్డ్ అసిస్టెంట్ సక్కుబాయి పాల్గొన్నారు.

